క్లుప్తంగా

కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు



రాజమహేంద్రవరంలో వేణును కలసి పుష్పగుచ్ఛం ఇస్తున్న సాలి వేణు

గోపాలపురం: పార్టీకి కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు లభిస్తుందని అనడానికి నిదర్శనం మారుమూల గ్రామంలో ఉన్న తనను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడమేనని సాలి వేణు అన్నారు. శనివారం ఆయన వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను కలసి తన నియామకంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ కోసం కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లి తన వంతు పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తానని సాలి వేణు పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిని కలసిన వారిలో కొడవటి బుజ్జిబాబు, నక్కా రాజబాబు, అంగడ సత్యప్రియ, ఉంగరాల సురేంద్రకుమార్ ఉన్నారు.

డివిజన్‌లో 126 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

దేవరపల్లి: డివిజన్‌లోని మూడు నియోజకవర్గాల్లోని తొమ్మిది మండలాల్లో 2024–25 రబీ కాలంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్టు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు సి.చంద్రశేఖర్ తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో 38, నిడదవోలు నియోజకవర్గంలో 48, కొవ్వూరు నియోజకవర్గంలో 40 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. పండించిన పంటను రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఆయన తెలిపారు. రైతుకు ఇష్టమైన మిల్లుకు తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు రైతు సేవా కేంద్రాల్లోని సాంకేతిక సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. పలు మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామన్నారు. నిడదవోలు మండలంలో 22, పెరవలి మండలంలో 14, ఉండ్రాజవరం మండలంలో 12, కొవ్వూరు మండలంలో 14, చాగల్లు మండలంలో 14, తాళ్లపూడి మండలంలో 12, గోపాలపురం మండలంలో 9, దేవరపల్లి మండలంలో 15, నల్లజర్ల మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఏడీఏ చంద్రశేఖర్ తెలిపారు.

మెట్టలో అకాల వర్షం

- ఈదురుగాలులతో వాన
- తడిచిన మిర్చి కళ్లాలు, ధాన్యం రాశులు
- పొగాకు రైతుల్లో కలవరం

దేవరపల్లి: మెట్ట ప్రాంతంలోని పలు గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. సుమారు గంట పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వానకు రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ఉరుకులు పరుగులు పెట్టారు. కళ్లాల్లోని ఎండు మిరపకాయలు, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్న, పందిళ్లలోని పొగాకు అకాల వర్షానికి తడిచినట్టు రైతులు తెలిపారు. పల్లంట్ల, కురుకూరు గ్రామాల్లో వర్షం ఎక్కువగా కురడం వల్ల కళ్లాల్లోని ఎండు మిరపకాయలు, పందిరిలోని పొగాకు తడిచినట్టు రైతు వల్లభనేని కిషోర్ తెలిపారు. ఊహించని విధంగా వాతావరణం చల్లబడి ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు, వర్షం కురిసినట్టు రైతులు తెలిపారు. మిరపరాశులతో బరకాలు కప్పే సమయం కూడా లేదని రైతులు వాపోయారు. రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం రాశులు, మొక్కజొన్నలు వర్షానికి తడిచినట్టు రైతులు తెలిపారు. రాశుల వద్ద గల రైతులు హడావుడిగా రాశులపై బరకాలు కప్పి పంటను కాపాడుకున్నారు. దేవరపల్లి మండలంలో గౌరీపట్నం, దుద్దుకూరు, బందపురం, యర్నగూడెం, సూర్యనారాయణపురం, త్యాజంపూడి గ్రామాల రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టి ఉంచారు. పొగాకు తోటలు కూడా వర్షాలకు దెబ్బతింటాయని రైతులు తెలిపారు. వర్షాలు కురిస్తే పొగాకు ఆకులు నాణ్యత దెబ్బతిని, గుల్లబారి దిగుబడి తగ్గుతుందని రైతులు తెలిపారు. ఈ నెలాఖరు వరకు వాతావరణం పొడిగా ఉంటే పొగాకు రైతులు గట్టెక్కుతారని పలువురు రైతులు అంటున్నారు. అకాల వర్షాలకు రైతులు కలవరపడుతున్నారు.



గౌరీపట్నం వద్ద ధాన్యం రాశులకు బరకాలతో రక్షణ



దేవరపల్లిలో జోరు వాన



పల్లంట్లలో అకాల వర్షానికి కళ్లంలో తడిసిన ఎండు మిరపకాయలు



దుద్దుకూరులో సాగులో ఉన్న వర్జీనియా పొగాకు తోట

దొమ్మేరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొవ్వూరు: దొమ్మేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.మాధవ రావు, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌రెడ్డి, డీసీవో కృష్ణకాంత్, మండల తహసీల్దార్ ఎం.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌కు ఉచిత శిక్షణ

ఉండ్రాజవరం: స్థానిక బౌద్ధ దమ్మ పీఠం (మైత్రేయ బుద్ధ విహార ట్రస్ట్)లో సోమవారం నుంచి ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ నిర్వహిస్తున్నట్టు బౌద్ధ పీఠాధిపతి భంతే అనాలియో శనివారం తెలిపారు. ఈకోచింగ్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని తెలిపారు. గత మూడు ఏళ్లుగా ధమ్మపీఠంలో ఏర్పాటు చేసిన పాలిసెట్ కోచింగ్‌కు హాజరైన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం సెల్ నెంబర్ 98668 48509, 85007 68009ను సంప్రదించాలన్నారు.

శ్రీరామ నవమికి సర్వం సిద్ధం

- సీతారాముల పరిణయ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- గ్రామాల్లో ఆలయాల ముస్తాబు

దేవరపల్లి: రాములోరి కల్యాణ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామాల్లోని రామాలయాల్లో ఏర్పాట్లు చేశారు. కల్యాణ వేడుకల అనంతరం భారీ అన్నసమారాధనలు నిర్వహించనున్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో సీతారామస్వామి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. దేవరపల్లిలోని కోదండ రామాలయం, పల్లపు వీధి రామాలయం, బందపురం, యర్నగూడెం, త్యాజంపూడి, లక్ష్మీపురం, పల్లంట్ల, చిన్నాయగూడెం, యాదవోలు, తదితర గ్రామాల్లోని రామాలయాలను శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి స్వామి వారి కల్యాణ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

నిడదవోలు రూరల్‌లో..

నిడదవోలు రూరల్: ఉనకరమిల్లి గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు ఆదివారం నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 83వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో చలువ పందెళ్లు, భారీ విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. 6న ఉదయం శ్రీరామచంద్రమూర్తి, సీతాదేవిలకు కల్యాణం వైభవంగా నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం భజన కాలక్షేపం, రాత్రి 8 గంటలకు సత్య ఆర్కెస్ట్రా, 7న సినిమాస్టిక్ షో, 8న కూచిపూడి నృత్య ప్రదర్శన, 9న శాస్త్రీయ సంగీతం, 10న న స్వామివారి ఊరేగింపు, 11న రాక్‌స్టార్ ఆర్కెస్ట్రా, 13న భారీ అన్నసమారాధన, 13న సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటిక ప్రదర్శిస్తున్నట్లు గ్రామ వర్తక సంఘం, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

నిడదవోలు: పట్టణంలోని యాదవుల వీధిలో ఉన్న సీతారామ ఆలయం వద్ద 25వ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామచంద్రమూర్తి, సీతామహాలక్ష్మి అమ్మవార్లకు వైభవంగా కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి కల్యాణాన్ని కనులారా తిలకిస్తారు. నవమి రోజున ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్లకు మంగళ స్నానం, అనంతరం పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారుడుగా ముస్తాబు చేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు. బ్రహ్మర్షి బాదంపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బ్రహ్మర్షి ధూళిపాళ ప్రభాకర్ కృష్ణమూర్తిచే ప్రత్యేక ప్రసంగం ఏర్పాటు చేశారు. ఈనెల 7న సాయంత్రం కూచిపూడి, భరత నాట్య ప్రదర్శన, 8న హనుమాన్ చాలీసా పారాయణం, 9న కోలాటం ఏర్పాటు చేశారు. 10న స్వామివారి దివ్య మంగళ ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం, 11న భగవద్గీత పారాయణం, 12న స్వామివారికి పుష్పయాగం, 13న నాంగల్యదేవి భక్తి రంజని కార్యక్రమం, 19న అన్న సమారాధన నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.



దుద్దుకూరులో ఉన్న సీతారామస్వామి

చాగల్లులో..

చాగల్లు: శ్రీరామ నవమి ఉత్సవాలకు మండలంలోని రామాలయాలు ముస్తాబు అయ్యాయి. ఆలయాల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేసి విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. బ్రాహ్మణగూడెం రామాలయంలోను, ఎస్.ముప్పవరం, ఊనగట్ల, చిక్కాల తదితర గ్రామాల్లో రామాలయాల్లో ఆదివారం నిర్వహించే సీతారామ కల్యాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

పెరవలి: అన్నవరప్పాడు వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. స్వామి, అమ్మవార్లను వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారు జామున 4 గంటలకే మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయంలోని తులసి కోట వద్ద దీపాలను వెలింగిచారు. ఈ అన్న సమారాధనలో 6 వేల మంది భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారని ఆలయ ఈఓ మీసాల రాధాకృష్ణ తెలిపారు.

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

తాళ్లపూడి: యువత కలిసికట్టుగా ఉండాలని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ మనువడు డాక్టర్ అన్షుల్ అవిజిత్ అన్నారు. మండలంలోని పెద్దేవం సినిమా హాల్ సెంటర్ వద్ద శనివారం రాత్రి మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆయన మనువడు, మాజీ లోక్ సభ స్పీకర్ మీరాకుమారి కుమారుడు డా. అన్షుల్ అవిజిత్ చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్‌రామ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో పార్టీలకు అతీతంగా మాదిగల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. అన్షుల్ అవిజిత్‌తో పాటు ముఖ్య అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మాజీ మంత్రి కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్యే, జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు, మాజీ వీసీ పి.జార్జి విక్టర్, అరుగొలను జాస్మిన్, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఎంపీటీసీ హరిబాబు, తిగిరిపల్లి గోపి, తిగిరిపల్లి ప్రసాద్, గెడ్డం విజయభాస్కర్, సిర్రా గంగారావు, సిర్రా గోపి, ముప్పిడి మహలక్ష్మి, పసలపూడి కటాక్షం, యువజన సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రావూరుపాడులో జగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు.



పెద్దేవంలో విగ్రహావిష్కరణలో పాల్గొన్న అన్షుల్ అవిజిత్ తదితరులు

దళిత బాంధవుడు జగ్జీవన్‌రామ్

- మాజీ హోంమంత్రి తానేటి వనిత
- ఘనంగా మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలు

నల్లజర్ల: దేశమాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ దళిత బాంధవుడు అని మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తానేటి వనిత అన్నారు. దూబచర్ల గాంధీ కాలనీలో శనివారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ హోంమంత్రి తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటరానితనం, వివక్షతను రూపుమాపడానికి ఎంతో కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెల్లంకి వెంకటసుబ్రమణ్యం, నాయకులు బంక అప్పారావు, తొమ్మండ్రు రవి, పంది సత్యనారాయణ, తొమ్మండ్రు రమేష్, చేబ్రోలు బాలాజీ, తాడిగడప నాగేశ్వరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో..

నల్లజర్లలోని అనాథపిల్లల నందనిలయంలో ఎంపీడీఓ సింహాద్రిరావు, వివిధ శాఖల అధికారులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శశి స్కూల్ వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలశాఖ అధ్యక్షులు మద్రి కిశోర్, స్థానిక నాయకులు, ఉద్యోగులు, మహిళలు హాజరయ్యారు.

కొవ్వూరు: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని కొవ్వూరు పట్టణంలో శనివారం నిర్వహించారు. మెరకవీధిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠ మణి రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, మండల పార్టీ అధ్య క్షుడు సుంకర సత్యనారాయణ, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, చౌటుపల్లి వీరన్న, గంధం శేషసాయి, పలపాల సూర్యచంద్రం, కొయ్య దుర్గారావు, కొడవటి దేవా తదితరులు పాల్గొన్నారు. కాపవరం శివారు గోవర్ధన గిరిమెట్టలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేశారు. డాక్టర్ ఖాన్ సాహెబ్, వరిగేటి సుధాకర్, రాపాక శ్రీనివాస్, వరిగేటి రాజు యూత్ సభ్యులు పాల్గొన్నారు. దొమ్మేరులో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఐ.పంగిడి గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.



దూబచర్లలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ హోం మంత్రి తానేటి వనిత



కొవ్వూరు పట్టణంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు

దళిత జనోద్ధరణకు జగజ్జీవన్‌రామ్ కృషి

చాగల్లు: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని నందిగం పాడు సర్పంచ్ కుదప రాంబాబు అన్నారు. నందిగంపాడు గ్రామంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి సర్పంచ్ కుదప రాంబాబు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు.అపంతరం గ్రామంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిలీ ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, ఆరుందతి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఊనగట్లలో పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రావన్‌కుమార్, సర్పంచ్ మట్టా వెంకట్రావు జగజ్జీవన్‌రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లులు అర్పించారు. పారిశుధ్య సిబ్బందికి కిట్లు పంపిణీ చేశారు.బ్రాహ్మణగూడెం, ఎస్ ముప్పవరం, చిక్కాల, మీనానగరం, దారవరం, కుంకుడుమిల్లి, గౌరిపల్లి, మల్లవరంలోను ఆరుందతి యువజన సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు.

నిడదవోలు రూరల్: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని బాబూ జగ్జీవన్‌రామ్ మనవడు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారి కుమారుడు డాక్టర్ అన్షుల్ అవిజిత్ అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం అరుంధతీపేటలో నూతనంగా నిర్మించిన 9 అడుగుల బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని అన్షుల్ అవిజిత్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా జగ్జీవన్‌రామ్ దళితుల సంక్షేమానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ సి.కాశీం మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌లను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం అన్షుల్ అవిజిత్, కాశీం, మండపం నిర్మాణ దాత వద్ల మూడి దేవదాసులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బాబూ యువజన సేవా సంఘం అధ్యక్షుడు ముప్పిడి రాజారత్నం, కార్యదర్శి కొల్లి శ్రీను, అరుగొలను జాస్మిన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తిమ్మరాజుపాలెం, తాడిమళ్ల, కోరుమామిడి, శంకరాపురం, కంసాలిపాలెం, డి.ముప్పవరం, గోపవరం గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. గోపవరంలో బ్లడ్ క్యాంపు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

వాడవాడలా వేడుకలు

దేవరపల్లి: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి దళితవాడలోని కమ్యూనిటీ భవనం వద్ద గల ఆయన విగ్రహానికి సర్పంచ్ కడిమి వీరకుమారి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు కడిమి రాజు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తాతపూడి సురేష్, మండల అధ్యక్షుడు కోడి సూరిబాబు, జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పూలమాలలు వేశారు.

✦ దుద్దుకూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జగ్జీవన్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి అంజలి ఘటించారు.

ఉండ్రాజవరం: భారత తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘం సంస్కర్త అని, ఆయన చేసిన సేవలు ఎనలేనివని ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి అన్నారు. గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వి.రామారావు, ఈవోపీఆర్డీ ఆంజనేయ శర్మ, పాలాటి శరత్‌బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కాల్ధారి గ్రామంలో మండల వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, దమ్మెన్నులో సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు గెద్దం రామకృష్ణ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

నిడదవోలు: దళితులు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. పట్టణంలోని సుబ్బరాజుపేటలో శనివారం జగ్జీవనరామ్ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన మంత్రి దుర్గేష్ జగ్జీవనరామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన నాయకులు రంగా రమేష్, పొలిరెడ్డి వెంకటరత్నం, పెన్మత్స చందు, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో జగ్జీవనరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బైపే రాజేశ్వరరావు, ఎల్లమిల్లి రాజ్‌కుమార్, భీమడోలు కిరణ్‌కుమార్, కొల్లి కిషోర్, చెట్టి రామకృష్ణ, గెద్దం దయామణి తదితరులు పాల్గొన్నారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో జగ్జీవనరామ్ జయంతి నిర్వహించారు.

పేదల అభ్యున్నతి కోసం కృషి

తాళ్లపూడి: పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సీపీ నియోజకరవర్గ కోర్డినేటర్ తలారి వెంకట్రావు అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో శనివారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్నదేవరపేట, పెద్దేవం, వేగేశ్వరపురం, పైడిమెట్ట సెంటర్, తాళ్లపూడి, వేగేశ్వరపురం, మలకపల్లి, గజ్జరం, బల్లిపాడు తదితర గ్రామాల్లో జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిమెట్ట సెంటర్‌లో తలారి వెంకట్రావు, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు తదితరులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. అనంతరం జేవీ ప్రమోద్ కుమార్ రాసిన అరుంధతీయులు అసమాన్యులు పుస్తకాన్ని తలారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.దమయంతి, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్‌కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, నాయకులు యాళ్ల బాబురావు, కవల నాగేశ్వరరావు, నామా ప్రకాశం, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



దేవరపల్లిలో జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న సర్పంచ్ వీరకుమారి, యూత్ సభ్యులు



సమిశ్రగూడెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ అన్షుల్ అవిజిత్, కమిటీ సభ్యులు



ప్రక్కిలంకలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ తలారి వెంకట్రావు, ఎంపీపీ, యూత్ సభ్యులు

జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు

గోపాలపురం: బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన ఆదర్శప్రాయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత అన్నారు. మండలంలోని భీమోలు గ్రామంలో శనివారం జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ దేశ. స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం పోరాటం చేసిన ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకులపాటి శ్రీనివాస్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు వీర్లగడ్డ నాగేంద్ర, బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



భీమోలులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న జెడ్పీటీసీ లలిత